నేటి దినపత్రిక
సూర్య
కర్నూలు | నంద్యాల
బుధవారం | 17 జనవరి 2024 పేజీలు 8

# గుండ్రేవుల సాధన కోసం పాదయాత్ర



- ఫిబ్రవరి మొదటివారంలో పాదయాత్రకు కార్యచరణ
- ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు గుండ్రేవుల వద్ద ఒక్కరోజు నిద్ర చేయాలి
- బిజెపి రాష్ట్ర నాయకులు కపిలేశ్వరయ్య

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** కర్నూలు జిల్లాలో గుండ్రేవుల ప్రాజెక్టు సాధన కోసం మొదటి వారంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించనున్నట్లు గుండ్రేవుల నుండి కర్నూలు కలెక్టరేట్ వరకు ఐదు రోజులపాటు ఈ పాదయాత్ర కొనసాగుతుందని బిజెపి రాష్ట్ర నాయకులు కపిలేశ్వరయ్య పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో కర్నూలు మాజీ అసెంబ్లీ కన్వీనర్ రంగస్వామి, జిల్లా నాయకులు కాలింగి నరసింహ వర్మ, కాశీ విశ్వనాథ్, మిగతా 2లో

# మురళీకృష్ణ 'దా'రెటు

- టీడీపీ వైపా...
- కాంగ్రెస్ వైపా...
- అయోమయంలో అభిమానులు

**కోడుమూరు, మేజరున్యూస్ :** రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టి టికెట్ ఇస్తుందన్న పరిగెల మురళీకృష్ణ ఆశ అడియాసగా మారాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టి నే నమ్ముకొన్న మురళీకృష్ణ పార్టి అధిష్టానం తీసుకున్న నిర్ణయంతో కంగుతిన్నారు. కోడుమూరు నియోజకవర్గం పైసిపి ఇన్‌చార్జీగా ఆదిమూలపు సతీష్‌ను పార్టిహైకమాండ్ ప్రకటించడంతో మురళీకృష్ణ 'దా'రెటు అనే అయోమయం మిగతా 2లో



హరహర మహదేవ శంభో...

రాంపురంలో వైభవంగా రామలింగేశ్వరస్వామి

# రథోత్సవం



- రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, సోదరులు

**మంత్రాలయం, మంత్రాలయంరూరల్ మేజరున్యూస్ :** మండలంలోని రాంపురం గ్రామంలో శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తలైన ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, ఆయన సోదరులు వై.సీతారాంరెడ్డి, వై.శివరామిరెడ్డి, వై.వెంకటరామిరెడ్డి, వై.సాయిప్రసాదరెడ్డి యువ నాయకులు వై. ప్రదీప్‌కుమార్‌రెడ్డి, వై.ధరణీధర్ రెడ్డి, జయమనోజ్‌రెడ్డిల సారథ్యంలో శ్రీరామ లింగేశ్వరస్వామి రథోత్సవం శుక్రవారం మిగతా 2లో



అభిమానుల కోలాహం నడుమ అలరించిన రథోత్సవం





బహుమతులు అందజేస్తున్న చల్లా శ్రీలక్ష్మి

## విజేతలకు బహుమతులు అందజేత

**అవుకు, మేజర్‌న్యూస్ :** అవుకు మండలం రామాపురం గ్రామం నందు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి క్రికేట్ పోటీలను స్వర్గీయ ఎమ్మెల్సీ శ్రీ చల్లా భగీరథ రెడ్డి సతీమణి అవుకు మండల జెడ్‌పిటిసి చల్లా శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలు మంగళవారం ముగిశాయి. వివిధ ప్రాంతాల నుంచి 40 జట్లు పాల్గొన్న ఈ పోటీలలో బెలుంకు చెందిన సుబ్బుటీమ్ మొదటి బహుమతి 20116/-రెండవ బహుమతి రామాపురం టీమ్ 10116/-, మూడవ బహుమతి పెట్నికోటకు చెందిన పెద్దరాజు టీమ్ 5116/- బహుమతులను చల్లా శ్రీలక్ష్మి చేతులమీదుగా బహుమతి ప్రదానం చేయడం జరిగింది. అనంతరం చల్లా శ్రీలక్ష్మి మాట్లాడుతూ యువత క్రీడారంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను అభినందించి గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారులను వెలికి తీయడానికి వైసీపీ ప్రభుత్వం పని చేస్తుందని యువత క్రీడల్లో రాణించాలని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చల్లా చైతన్య రెడ్డి, చల్లా చరన్ రెడ్డి, చల్లా రాజ్యాభిషేక్ రెడ్డి, జూనియర్ చల్లా రామకృష్ణా రెడ్డి, రామాపురం గ్రామ పెద్దలు, నిర్వాహకులు, అభిమానులు, క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### బలిజ సంఘం ఆధ్వర్యంలో

## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**అవుకు, మేజర్‌న్యూస్ :** అవుకు పట్టణంలో9వ వార్డు నందు నీలి బాల ఉగ్ర కుమారుడు నీలి పుల్లయ్య మరణించిన విషయం తెలుసుకొని అవుకు బలిజ సంఘం ప్రెసిడెంట్‌కి తెలియజేయగా కమిటీ ఆదేశాల మేరకు భౌతికాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అవుకు బలిజ సంఘం వైస్ ప్రెసిడెంట్ నీరుకట్టు కిట్టన్న , మండల వైస్ ప్రెసిడెంట్ జానపాటి మెడికల్ ప్రసాద్ , సెక్రెటరీ దొర్నిపాటి వరప్రసాద్, ట్రెజరీ దంతెల రమణ, మండల జాయింట్ సెక్రెటరీ దంతెల వరప్రసాద్, ట్రెజరీ జక్కా మధు, గుర్రాల రామాంజనేయులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కునిగారి హరిప్రతాప్ వార్డు మెంబర్స్ మునిమడుగు రంగడు కంపిలి నాగరాజు కంపిలి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి



బహుమతులు అందజేస్తున్న మేకల రంగనాథ్ యాదవ్

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** క్రీడలు ఉత్సాహంతోపాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని ఆస్పరి గ్రామ పెద్దలు పిలుపునిచ్చారు. సంక్రాంతి సంబరాల్లోభాగంగా, కనుమ పండుగను పురస్కరించుకొని మండల కేంద్రమైన ఆస్పరి గ్రామంలో ఆస్పరి యూత్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ కబడ్డీ పోటీలు గత మూడు రోజులుగా వైభవంగా నిర్వహించారు. ఈ పోటీలను తిలకించడానికి గ్రామంలోని వందలాది యువకులు, ప్రజలు భారీ ఎత్తున తరలి వచ్చారు. ఈ సందర్భంగా గెలిచిన కబడ్డీ జట్టుకు మేకల రంగనాథ్ బహుమతులను ప్రధానం చేశారు. మొదటి బహుమతి రూ. 20వేలు, రెండవ బహుమతి రూ. 10వేలు, మూడవ బహుమతి రూ. 5వేలు కబడ్డీ పోటీల్లో గెలుపొందిన జట్లకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతంలో క్రీడలు నిర్వహించడం చాలా సంతోషకరమని, కావున అందరూ కలిసి కట్టుగా పోటీలను నిర్వహించడం చాలా గొప్ప విషయమని, మున్ముందు గ్రామంలో ఇలాంటి పోటీలు మళ్లీ నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరు పోటీల్లో పాల్గొన్న వారందరూ గెలుపోటములు సమానంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మురళీకృష్ణ 'దా'రెటు

(మొదటిపేజీ తరువాయి)

ఇక్కడి వైసిపి కార్యకర్తల్లో,అభిమానుల్లో నెలకొంది. తమ నాయకుడు రాజకీంగా ఎలాంటి అడుగులు వేస్తారో ఏ నిర్ణయం తీసుకొంటారో అనే అయోమయం అభిమానుల్లో నెలకొంది. 2014 ఎన్నికల అనంతరం వైసిపిలోగల శూన్యతను,బర్తీ చేసినట్లగా ఇప్పుడుకూడా కాంగ్రెస్‌పార్టిలో గల రాజకీయ శూన్యంను భర్తీ చేస్తారా,టిడిపిలో చేరి తన రాజకీయ గురువుతో జతకడతారా,వైసిపి అధిష్టానం పిలుపు కోసం వేచిచూస్తారా, అభిమానుల అంగీకారంతో స్వతంత్ర్య అభ్యర్థిగా రంగంలోకి దిగుతారా అనే అయోమయం ఇక్కడ కొనసాగుతోంది. తన రాజకీయ గురువైన కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి 2009 ఎన్నికల్లో పరిగెల మురళీకృష్ణను కాంగ్రెస్‌పార్టి అభ్యర్థిగా రంగంలోకిదింపి గెలిపించారు. అప్పటినుండే ప్రతిగ్రామంలో తన అనుచరవర్గాన్ని పరిగెల ఏర్పాటుచేసుకున్నారు. రాష్ట్రవిభజన అనంతరం 2014 ఎన్నికల్లో తిరిగి కాంగ్రెస్‌పార్టి అభ్యర్థిగా బరిలో ఉండగా, వైసిపి నుండి మల్లెపోగు మణిగాంది,బిజెపినుండి మాదారపు రేణుకమ్మ రంగంలో ఉండగానే దాదాపుగా 30 వేల ఓట్లు సాదించి రెండవస్థానంలో ఉన్నారు. అనంతరం వైసిపి ఎమ్మెల్యేగా గెలిచిన మణిగాంది టిడిపిలోకి చేరడంతో నియోజకవర్గంలో వైసిపికి నాయకుడులేని పరిస్థితి ఏర్పడింది. వైసిపిలో పరిగెల చేరికతో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టికి తిరిగి జోష్ పెరిగింది. 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో ఫ్యాన్‌గాలి భలంగా వీస్తున్న రోజుల్లో వైసిపి టికెట్ నాదే గెలుపునాదే అన్నదీమాతో ఉండగానే కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి వైసిపిలో చేరారు. దీంతో సీన్ అంతా మారిపోయి జరదొడ్డి సుధాకర్‌ను అదిష్టానం బరిలోకి దింపింది. పార్టికి సేవలు చేసిన తనను కాదని కొత్తగా చేరిన సుధాకర్‌కు టికెట్ ఎలా ఇస్తారని వైసిపి అధిష్టానంపై అలిగిన పరిగెల మురళీకృష్ణ తన రాజకీయగురువు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి చంద్రబాబు నాయుడి సమక్షంలో తెలుగుదేశంపార్టిలో చేరారు. విషయం తెలుసుకొన్న వైసిపి అధిష్టానం పరిగెలను పిలిపించుకొని చర్చించింది. మీసేవలను మర్చిపోలేదు పార్టిలో కొనసాగమని పార్టి అదికారంలోకి వస్తే సముచితస్థానం కల్పిస్తామని, 2024 ఎన్నికల్లో అవకాశం కల్పించేందుకు ఆలోచిస్తామని హామి యిచ్చింది. వైసిపి అధికారంలోకి రాగానే టిటిడి పాలకమండలిలో స్థానం కల్పించింది. ఈ రకంగానే రానున్న 2024 ఎన్నికలపై అదిష్టానం తప్పకుండా టికెట్ ఇస్తుందన్న ఆశలు పెంచుకొన్న మురళీ వైయస్సార్‌పార్టి మూడో జాబితాలో ఆదిమూలపు సతీష్ పేరు ప్రకటించగానే తన రాజకీయ భవిష్యత్తుపై పునరాలోచనలో పడ్డారు.

# గుండ్రేవుల సాధన కోసం పాదయాత్ర

(మొదటిపేజీ తరువాయి)

సందడి సుధాకర్‌లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల విభజన తర్వాత సాగునీటీ పథకాలన్నీ నంద్యాల జిల్లాలో ఉన్నాయని సుంకేసుల తప్ప మరో చెప్పుకోదగ్గ ప్రాజెక్టులులేవన్నారు. జిల్లాలో తాగునీరు కూడా దొరకని స్థితి నెలకొని ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యంత వెనుకబడిన జిల్లాలో లక్షలాది మంది వలస వెళ్తున్నారని ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వలసల మీద దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. గుండ్రేవుల వద్ద 20 టీఎంసీల సామర్థ్యంతో సుమారు 8వేల కోట్ల వ్యయంతో రిజర్వాయర్ నిర్మిస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అన్ని పార్టీలు ఎన్నికల సమయంలో కంటి తుడుపు చర్యగా హామీ ఇస్తారు గాని కార్యాచరణ వైపుగా ముందడుగు పడటం లేదన్నారు. గతంలో గుండ్రేవుల నిర్మించాలన్న డిమాండ్ తో గతంలో బిజెపి పాదయాత్ర చేసిందన్నారు.

ఇటీవల తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నంద్యాల పర్యటనలో తాను పట్టిసీమ దగ్గర ఒకరోజు నిద్రపోయి ప్రాజెక్టు పూర్తి చేశానని చెప్పాడని అలాగే గుండ్రేవుల ప్రాజెక్టు వద్ద ఒక్క రోజు నిద్ర చేసి పూర్తి చేయాలి కోరారు. అన్ని పార్టీలు రాయలసీమ ప్రాజెక్టులమీద దృష్టిలో పెట్టాలని కోరారు. ఈసమావేశంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసుల, మహిళా మోర్చా అధ్యక్షురాలు మాలతి, కోడుమూరు అసెంబ్లీ కన్వీనర్ ప్రేమ్ కుమార్, ఆలూరు అసెంబ్లీ కన్వీనర్ వెంకటరాముడు, పత్తికొండ అసెంబ్లీ కన్వీనర్ రంజిత్ కర్ణి, బిజెపి నాయకులు మధు గౌడ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



హొళగుంద లో రంగులు రంగవల్లిని వేస్తున్న బాలిక

## మండలంలో ఘనంగా మకర సంక్రాంతి పండుగ సంబరాలు

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలంలోని మకర సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా జరిగాయి. బోగి మంటలు,మకర సంక్రాంతి,కనుమ పండుగలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఇంటి ముందర రంగుల రంగవల్లిని వేసి బోమ్మలను పట్టి పూజలు చేసి తీపి తిండి పదార్థలను చేసి ఇంటిల్లి పాదిగా పండుగను కన్నుల పండువగా జరుపుకున్నారు. ధన ధాన్య ధర్మాలు చేశారు. గ్రామీణా ప్రాంతాల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.

# రాంపురంలో వైభవంగా రామలింగేశ్వరస్వామి రథోత్సవం

(మొదటిపేజీ తరువాయి)



రాత్రి వైభవంగా జరిగింది. వేకువజామునే స్వామి వారికి సుప్రభాతసేవ, నిర్మాల్య విసర్జన, అభిషేకాలు, తులసి అర్చన, ఉత్సవమూర్తికి పల్లకిసేవ కొనసాగాయి. శ్రీరామలింగేశ్వరుడికి నందికోలు సేవలు కొనసాగాయి. రథోత్సవ సమయంలో రక్షమాం రామలింగేశ్వర, హరహరమహాదేవ అన్న ఓంకార నాదాలు మిన్నంటాయి. రథోత్సవం ముందు వేదమంత్రోచ్ఛారణల ప్రజ్వరిళ్ళుతుండగా మంగళవాయిధ్యాలు, మేళతాళాల నడుమ నందికోలుసేవ, గొరవయ్యల సాంప్రదాయ నృత్యాలు, గురవయ్యల ఆటలు, కోలాటల ధ్వనులు కనువిందు చేశాయి. రథోత్సవంలో పాల్గొన్న భక్తులు, అభిమానులకు రాంపురం రెడ్డి సోదరులు భోజనసౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగింది. రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా మంత్రాలయం డిఎస్పీ సీతారామయ్య, మంత్రాలయం సీఐ ఎలీషావలి, మంత్రాలయం ఎస్సై వేణుగోపాలరాజు, మాధవరం ఎస్సై కిరణ్‌బాబుల ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. రథోత్సవం తిలకించేందుకు భక్తులు పలుప్రాంతాల నుంచి భారీగా రావడం జరిగింది. దీంతొ రాంపురం పురవీధులు జనసంద్రాలుగా మారాయి.

# నగరంలో విపరీతంగా పెరిగిపోయిన కుక్కల బెడద

**కుక్కలను తొలగించాలని సిపిఎం డిమాండ్**



**కర్నూలు నగరం,మేజర్‌న్యూస్ :** కర్నూలు నగరంలో ఏ వీధిలో చూసిన,ఎక్కడ చూసిన కూడా కుక్కల బెడద చాలా విపరీతంగా, పెరిగిపోయిందని సిపిఎం నగర కార్యదర్శి ఎం రాజశేఖర్,నగర కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ మొహమ్మద్ షరీఫ్ మండిపడ్డారు. మంగళవారం నగరపాలక సంస్థ కమిషనర్ ను కలిసి కర్నూలు నగరంలో విపరీతంగా పెరిగిపోయిన కుక్కల బెడదను తొలగించాలని వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నగరంలో వృద్ధులు, చిన్నపిల్లలు రోడ్లమీదకి రావాలంటే ,కుక్కలతో భయభ్రాంతులకు గురవలసిన పరిస్థితి ఉందని, చాలా చోట్ల కుక్కలు పిల్లలపైన ,వృద్ధుల పైన దాడులు చేస్తా ఉన్నాయని, వారు తెలియజేశారు. రాత్రి 8 అయితే చాలు బయటికి రాలేని పరిస్థితుల్లో వీధి ప్రజలు ఆ రకంగా ఉండవలసిన దుస్థితి ,ఈరోజు నగరపాలక సంస్థ హెల్త్ అధికారులు ఆ రకంగా వ్యవహరిస్తున్నారా అని అనుమానం కలుగుతావుందని, వారు తెలియజేశారు. మున్సిపల్ నగర పాలక అధికారులు కుక్కలను ,తీసుకొనిపోయి ఇంజక్షన్ లేసి వదిలి వేస్తున్నాం అని చెప్తున్నారు తప్ప, దాని వల్ల ఎటువంటి ప్రయోజనం లేదని తిరిగి ఆ కుక్కలను అదే విధులను ప్రజల పైన పిల్లలపైన వృద్ధుల పైన దాడులు చేసి గాయాలపాలు అవుతున్నారని, తక్షణమే నగరపాలక సంస్థ, పాలకమండలి కమిషనర్, హెల్త్ అధికారులు స్పందించి కుక్కల బెడద నుండి ప్రజలను రక్షించాలని, సిపిఎం పార్టీగా డిమాండ్ చేశారు.

# జిల్లాలో రెచ్చిపోయిన దొంగలు

**9 ఇండ్లలో చోరీలు**
**నాలుగు తులాల బంగారు,25తులాల వెండి పట్టీలు,నగదు దోపిడి**





కర్నూలులో దొంగతనం జరిగిన చోటు



ఆదోనిలో దొంగతనం జరిగిన చోటు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా ఇండ్లకు తాళాలు వేసి స్వంత గ్రామాలకు వెళ్లిన ఇండ్లనే టార్గెట్‌గా చేసుకున్న దొంగలు రెచ్చిపోయి కర్నూలు, ఆదోని పట్టణాలలో దొంగతనాలకు పాల్పడిన సంఘటన ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కర్నూలు తాలుకా పరిధిలోని ఆర్టీసీ కాలనీలో ఉన్న నాలుగు ఇండ్లలో సోమవారం రాత్రి దొంగలు పడి ఇండ్లలో ఉన్న బీరువాలను పగులగొట్టి కాలనీలో నివాసముంటున్న వెంకటేశ్వర్లు,శేఖర్,జగదీష్ అనే వారి ఇండ్లలో దొంగతనాలకు పాల్పడ్డారు. ఆర్టీ కాలనీలో నివాసముంటున్న వాచ్‌మెన్ వెంకటేశ్వర్లు తాలుకా పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదులో 10 తులాల వెండి గ్లాసులు,అరతులం బంగారు కమ్మలు,25 తులాల వెండి పట్టీలు దొంగలు దొంగలించుకొని వెళ్లారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ విషయమై తాలుకా సి.ఐ శ్రీరాం దొంగతనాలు జరిగిన ఇండ్లను పరిశీలించి సీసీ పుటేజ్ ద్వారా దొంగలను పట్టుకొనేందుకు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదే విధంగా ఆదోని పట్టణం నగర శివారులోని త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో టీచర్స్ కాలనీలో కూడా సోమవారం అర్ధరాత్రి సమయంలో దొంగలు హల్‌చల్ చేసి 5 ఇండ్లలో దొంగతనానికి పాల్పడ్డారు. ప్రధానంగా టీచర్ పెద్దయ్య ఇంట్లో రూ.10వేల నగదు,మూడు తులాల బంగారు నగలు,చోరీకి గురైనట్లు పెద్దయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మిగితా వారి ఇండ్లలో కూడా కొద్ది మొత్తంలోనే దొంగతనం జరుగడంతో వారు ఫిర్యాదు ఇచ్చేందుకు ముందుకు రాలేదు. అయిన పోలీసులు మాత్రం 5 ఇండ్ల యజమానులతో మాట్లాడి దొంగతనం జరిగిన విధానాన్ని పరిశీలించి వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఏది ఏమైనా కొత్త టీం దొంగల ముఠా జిల్లాలో ప్రవేశించిందని వారిని పట్టుకోకపోతే జిల్లాలో ఇంకా ఎన్ని దొంగతనాలు జరుగుతాయోనని జిల్లా ఎస్పీ క్రిష్ణకాంత్ ఆదేశాల మేరకు,కర్నూలు డిఎస్పీ విజయశేఖర్,ఆదోని డిఎస్పీలు శివనారాయణస్వామి ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి ఇప్పటికే దొంగలను పట్టుకొనే పనిలో నిమగ్నమైయ్యారు. అదే విధంగా రాత్రి గస్తీని కూడా ముమ్మరం చేశారు..

# ప్రజాభిప్రాయం తరువాతే సోలార్‌కు భూములు

**బనగానపల్లెమేజర్,న్యూస్:** ప్రజాభిప్రాయం సేకరించిన తరువాతే సోలార్‌కు భూములు తీసుకోవాలని ఏపీ రైతు సంఘం నాయకులు రాజశేఖర్ డిమాండ్ చేశారు. సోలార్ పరిశ్రమ కోసం బనగానపల్లె మండల పరిధిలోని పాతపాడు, కటికవానికుంట, మీరాపురం, ఫతేనగరం గ్రామాలకు చెందిన రైతు పొలాలను సేకరిస్తున్నారు. అయితే ప్రజాభిప్రాయం సేకరించకుండానే రైతు పొలాలను వారికి సంబంధించిన జాబితాను కూడా సిద్ధం చేయడంతో దీన్ని రైతు సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. ముందు ప్రజాభిప్రాయం సేకరించి ఏపి రైతులు సుముఖంగా ఉన్నారో అన్న విషయం తెలుసుకున్న తరువాత వారు పనులు చేపట్టాలని దాదాపుగా 650 ఎకరాలు ఈ పరిశ్రమకు అవసరం కాగా అందు కోసం వారు ఎటువంటి అనుమతులు లేకుండానే అక్కడక్కడ డ్రిల్లింగ్ పనులను కూడా చేపడుతున్నారు. పాతపాడు, మీరాపురం గ్రామాలకు చెందిన రెండుకార్లు పంటలు పండే పొలాలు ఈ పరిశ్రమకు తీసుకోవడం రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇది ఇలా ఉండగా మీరాపురం గ్రామ రైతుల పరిస్థితి గోరుచుట్టుపై రోకలి పోటు అన్నట్లుగా తయారైంది. ఒకవైపు జయజ్యోతి పరిశ్రమ కోసం ఉన్న పొలాలన్నీ ఇవ్వగా మిగిలిన మాగాని పొలాలు సైతం సోలార్ ప్రాజెక్టుకు తీసుకుంటుండటంతో రైతులు లబోదిబో మంటున్నారు. గతంలో జయజ్యోతి పరిశ్రమ భూములు కోల్పోయిన రైతులకు ఉద్యోగాలిస్తామని హామి ఇచ్చినా భూములు పోయిన రైతులకు ఒక్క ఉద్యోగం ఇచ్చిన పాపాన పోలేదని ఆ నష్టం నుంచి కోలుకోవడానికే ఇంకా సమయం పడుతుందని ఈలోపే సోలార్ పరిశ్రమ అంటూ ఉన్న భూములు లాక్కొవడానికి ట్రై చేస్తున్నారని మీరాపురం గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే రైతు సంఘం నాయకులు మాత్రం ప్రజాభిప్రాయం తీసుకున్న తరువాతే భూములను తీసుకున్నారని 2013 భూ సేకరణ చట్టాన్ని పూర్తిగా అమలు చేయాలని లేకపోతే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీసు ముందు ఆందోళన చేస్తామని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు, రైతులు దొర్నిపాడు వెంకటేశ్వర్లు, వెంకట కళాధర్, నారాయణ రెడ్డి, మహేంద్ర, సత్యంరెడ్డి, ఫతేనగరం గ్రామ రైతులు ఎల్లా క్రిష్ణుడు, గోపాల్, తిమ్మరాజు, బాబయ్య, రామచంద్రుడు, మద్దిలేటిస్వామి, సురేష్‌బాబు, భాస్కరయ్య పాల్గొన్నారు.




రైతులతో మాట్లాడుతున్న రైతు సంఘ నాయకులు

# టీచర్స్ కాలనీలో దొంగల హల్‌చల్

**– పట్టణంలో రోజు రోజుకు పెరుగుతున్న దొంగల బెడద – హడలెత్తిపోతున్న పట్టణ ప్రజలు**
**– హాలీడేస్‌లో ఊరికెళ్తే ప్రతి ఒక్కరూ పోలీసులకు సమాచారం అందించాలి**

**ఆదోని మేజర్ న్యూస్ :** పట్టణంలోని టీచర్స్ కాలనీలో సోమవారం అర్ధరాత్రి దొంగలు హల్చల్ చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఇంటికి తాళం వేసుకొని వారి వారి సొంత ఊర్లకు వెళ్లగా, ఇదే అదునుగా భావించిన దొంగలు అర్ధరాత్రి ఐదు ఇండ్లలో చొరబడి దొరికిన కాటికి దోచుకెళ్లారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు చేరుకొని చోరికి గురైన ఇండ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఓ టీచర్ పెద్దయ్య ఇంట్లో రూ.10వేల నగదు, మూడు తులాల బంగారం చోరికి గురైనట్లు బాధితుడు తెలిపారు. మిగతా నాలుగు ఇండ్లలో ఇంతవరకు చోరికి గురైందో క్లూజ్ టీం ద్వారా పూర్తి వివరాలను సేకరిస్తున్నట్లు టుటౌన్ సిఐ గోపి సూచించారు.




# ఆర్టీసీ బస్సును ఢీకొన్న బైకిస్టు

**బైకిస్టుకు తీవ్ర రక్త గాయాలు**



**వెల్దుర్తిరూరల్, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైనవెల్దుర్తి పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్‌లో ఉన్న తెలుగు తల్లి విగ్రహం వద్ద మకర సంక్రాంతి రోజున ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును బైకు పై వస్తున్న ఓ యువకుడు స్పీడుగా వచ్చి ఢీకొన్న సంఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు .. కర్నూలు పట్టణంలోని కల్లూరు మండలం ఎర్రకత్వ గ్రామానికి చెందిన శంకర్ అనే వ్యక్తి కుమారుడు రమేష్ తన స్వంత పని నిమిత్తం వెల్దుర్తి మండలానికి వచ్చి తిరిగి కర్నూలుకు వెళ్లుతున్న సమసయంలో వెల్దుర్తి పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్‌లో ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును బైకు పై స్పీడుగా వచ్చి ఢీకొన్నాడు. ఈ సంఘటనలో యువకుడికి తీవ్ర రక్త గాయాలయ్యాయి. ఈ సంఘటనను గమనించిన అక్కడే విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ యువకుడిని ఆటోలో వెల్దుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి వైద్యం కోసం తరలించారు. అక్కడ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించినట్లు సమాచారం.

# నమ్మించాడు.. మోసం చేశాడు..

**ప్రేమ పేరుతో మాయ మాటలు చెప్పి వదిలేయాలనుకున్నాడు..**
**చట్టానికి వ్యతిరేకంగా మరో పెళ్లికి సిద్ధమయ్యాడు..**
**నాకు న్యాయం చెయ్యండి.. బాధితురాలు కళ్ళే సుమలత...**



మోసం చేసిన ఎల్లరాజు

**వెల్దుర్తి మేజర్ న్యూస్:** ప్రేమ పేరుతో నమ్మించి పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి మరో పెళ్లికి సిద్ధమైన నిత్య నూతన పెళ్ళికొడుకు ఉదాంతం వెల్దుర్తి మండల పరిధిలోని రత్నపల్లి గ్రామంలో వెలుగు చూసింది. బాధితురాలు కళ్ళే సుమలత తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. 2017 సంవత్సరంలో రత్నపల్లి గ్రామానికి చెందిన చిన్న హనుమంతు కుమారుడు ఎల్ల రాజుతో నాకు పరిచయం ఏర్పడింది. అప్పటినుండి మా గ్రామంలో అందరికీ తెలిసే విధంగా మా ప్రేమ వ్యవహారం కొనసాగింది. ఆరు నెలల తర్వాత పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి. నన్ను శారీరకంగా మానసికంగా వాడుకొని వదిలేశాడు, దీంతో నేను స్థానిక వెల్దుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాను. నా యొక్క కేసు డోన్ కోర్టు నుండి కర్నూల్ కోర్టుకు ఆపిల్ చేయడం జరిగింది. ఈ మధ్యకాలంలో నన్ను ప్రేమించినటువంటి ఎల్లరాజు మరొకరితో పెళ్లికి సిద్ధమై ఎంగేజ్మెంట్ చేసుకున్నట్లు తెలిసింది. ప్రేమ పేరుతో వంచించి మోసం చేసిన ఎల్ల రాజు పై చట్టపరమైన చర్యలు తీసుకొని నాకు న్యాయం జరిగే విధంగా చూడాలని బాధితురాలు సుమలత పోలీసులను కోరినట్లు వెల్లడించింది.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** తమతో పాటు చిన్నతనంలో పదవ తరగతి చదువుకున్న స్నేహితుడి కుటుంబానికి తోటి స్నేహితులు అండగా నిలిచి ఆర్థిక సాయం అందించారు. వివరాలలోకి వెళితే 1994-1995 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న మల్లెపల్లె గ్రామానికి చెందిన పి.పెద్దరాజు రెండు రోజుల క్రితం మృతి చెందాడు. ఈ సందర్భంగా తోటి మిత్ర బృందం తన మిత్రుడి జ్ఞాపకార్థం మృతుడు పెద్దరాజు కుటుంబానికి రూ.35వేలు ఆర్థిక సాయం అందజేశారు.



స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న తోటి విద్యార్థులు

# అంగన్వాడీలకు అండగా ఉంటాం..

**డోన్ మేజర్ న్యూస్ :**

అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ 36 రోజులుగా తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని చేస్తున్న సమ్మెకు సిపిఐ అండగా ఉంటుందని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు అన్నారు. మంగళవారం 36వ రోజు కొనసాగుతున్న ఏఐటియుసి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ సమ్మె శిబిరానికి వెళ్లి కార్మికులు ప్రజలు అండగా ఉండేందుకు తెలిపేటటువంటి కోటి సంతకాల సేకరణలో భాగంగా అండగా ఉంటామని సంతకం చేశారు .రంగనాయుడు పాటు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య ఏఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు పుల్లయ్య అబ్బాస్ అంగన్వాడి వర్కర్స్ అండ్ ఎల్పర్స్ అసోసియేషన్ నాయకురాలు జులేఖ స్వర్ణ సరళ సుదర్శనమ్మ సెక్టార్ లీడర్స్ అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కుటుంబం సంతోషంగా పండగ చేసుకుంటూ ఉంటే ఒక లక్షా ఆరువేల మంది అంగన్వాడి వర్కర్స్ రోడ్డు మీద తమ గోడు వెళ్ళవేసుకుంటూ దీక్ష చేస్తున్నారని ఆయన మాత్రం అందరూ బాగుండాలని కోరుతున్నాడు మరి మహిళలు బాగుండాలా లేదా ముఖ్యమంత్రి చెప్పాలన్నారు. ఇప్పటికే చాలాసార్లు చర్చలు జరిపి వేతనాలు పెంచే విషయంలో దాటవేయడం అన్యాయమని తెలంగాణ కన్నా వెయ్యి రూపాయలు ఎక్కువ ఇస్తానన్న మాట తప్పడం కాదన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ కు కనీస వేతనాలు అమలు చేయాలని ఉద్యోగులుగా గుర్తించాలని అనేక డిమాండ్స్ పరిష్కారం చేయకపోతే సిపిఐ పార్టీగా ప్రజలను సమీకరించి ప్రత్యక్ష ఆందోళనకు దిగాల్సి వస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.

సూర్య
బుధవారం 17 | జనవరి 2024

## కన్నుల పండుగగా తాండవ మల్లేశ్వర స్వామి కళ్యాణం


కళ్యాణం జరిపిస్తున్న పురోహితులు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన కొత్తపల్లిలో శ్రీ తాండవ మల్లేశ్వర స్వామి, పార్వతీదేవిల కళ్యాణ మహోత్సవం సోమవారం రాత్రి సమయంలో భక్త జనుల మధ్య కన్నుల పండుగగా భాజా భజంత్రీల నడుమ జరిగింది.సోమవారం ఉదయం స్వామి వారికి బిందె సేవ, రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, సాయం కాలం వేళ ప్రదోష పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలకు పురోహితులు కళ్యాణంను ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం స్వామి వార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయం కాలం వేళ ప్రభోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. భక్తులు స్వామి వార్లకు ప్రత్యేక పూజలు చేసి కాయాకర్పూరం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో ఉత్సవాల సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా కొత్తూరు సుబ్బరాయుడి గ్రామోత్సవం

**– గ్రామోత్సవానికి ముస్తాబైన స్వామి వారు**


గామోత్సవానికి సిద్ధమైన స్వామి వారు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ప్రముఖ శైవ క్షేత్రం, లక్ష లాది మంది భక్తుల ఆరాధ్య దైవమైన పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారి ఉత్సవమూర్తుల గ్రామోత్సవం సోమవారం రాత్రి అంగ రంగ వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆలయ ఈఓ రామకృష్ణ ఆధ్వర్యంలో శ్రీ స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు నారాయణ స్వామి, సురేష్ శర్మ, వీరయ్య స్వామి, తదితరులు అభిషేకార్చనలు, విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ వల్లీ దేవసేన సుబ్రమణ్యేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి దేవస్థానం నుంచి పల్లకిలో గ్రామోత్సవంను గ్రామ పురవీధుల్లో మంగళ వాయిధ్యాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాణ్యం ఎస్సై అశోక్, గ్రామ పెద్దలు కృష్ణారెడ్డి, మిలటరీ సుబ్బారెడ్డి, వెంకటసుబ్బయ్య, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, గ్రామ ప్రజలు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో ఘనంగా సంక్రాంతి సంబరాలు


బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంతో పాటు మండలంలోని గ్రామాలలో ప్రజలు సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అందులో భాగంగా అహోబిలా ప్రైమ్ నేచర్ హోమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శిల్పా నేచర్ హోమ్స్ నందు సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా జరిగాయి. భోగి పండుగ రోజు భోగిమంట వేసి మహిళలు భోగి పళ్లతో చిన్న పిల్లలను అశ్విదరించారు. సంక్రాతి రోజు ముగ్గుల పోటీలు, జంటల ఆటల పోటీలు, పిల్లల డాన్సు, హౌసి గేమ్ మొదలగు కార్యక్రమాలలో సభ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. డాక్టర్. రామ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, నాగేంద్ర ప్రసాద్, టెంట్ హౌస్ కుమార్, నరసింహ , మాధవి, సుధ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## చిన్నహ్యాటలో మంచినీటి ఎద్దడి

- ★ పైప్‌లైన్ లీకేజీతో వందవాగలికి అందని నీరు
- ★ తోపుడు బండిలో బిందేలు పెట్టుకుని నీటి కోసం ఇబ్బందులు పడుతున్న చిన్నహ్యాట ప్రజలు
- ★ వారానికి మంచినీటిని వదులుతున్నారంటున్న ప్రజలు
- ★ ప్రజల కష్టాలను చూసినా పట్టించుకోని అధికారులు..పాలకులు



**హొళగుంద,మేజర్‌న్యూస్ :** వేసవి కాలం మొదలు కాక ముందే అప్పుడే గ్రామాల్లో మంచినీటి ఎద్దడి ఏర్పడింది. హొళగుంద మండలం చిన్న హ్యాట గ్రామంలో మంచినీటి ఎద్దడి ఏర్పడింది.సమ్మతగేరి వద్ద ఉన్న స్టోరేజ్ ట్యాంక్ నుండి గ్రామాలకు నీటిని సరఫరా చేస్తున్నారు. అందులో చిన్నహ్యాట గ్రామానికి కూడా నీటిని సరఫరా చేస్తున్నా రు.ఆయితే మా గ్రామానికి వారానికి ఒక సారీ నీటిని సరఫరా చేస్తుండడంతో వచ్చిన నీటిని పట్టుకునేందుకు ట్యాబ్ వద్దకు వస్తున్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు.తోపుడు బండిలో బిందేలను పెట్టుకుని కాలనీ ప్రజలందరు చాలా ఇబ్బందులు పడుతున్నారు.మా సమస్యలు అధికారులు గ్రామ ప్రజాప్రతినిధులు ఎవ్వరు పట్టించుకోవడంలేదని చిన్నహ్యాట గ్రామస్తులు విమర్శించారు.ఆదేవింధంగా కడ్లేమాగి వద్ద ఉన్న స్టోరేజ్ ట్యాంక్ నుండి వందవాగలి గ్రామానికి ఏర్పాటు చేసిన ఫైఫ్ లైన్‌మార్గ మధ్యంలో లీకేజ్ అవుతుండంతో గ్రామానికి నీరు రావడంలేదని లేదని ఆ గ్రామ ప్రజలు చెబుతున్నారు.సరఫరా అవుతున్నా నీరు మార్గ మధ్యంలో ఆవిరి అవుతున్నా సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని విమర్శిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి గ్రామాల్లో మంచినీటి ఎద్దడిని నివారించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## వైభవంగా పారువేట ఉత్సవాలు


పల్లకిలో ఊరేగిస్తున్న దృశ్యం


గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**చాగలమర్రి,మేజర్‌న్యూస్ :**మండలంలో గొడిగినూరు, ముత్యాలపాడు, చిన్నభోదనం పెద్దవంగలి గ్రామాలలో సంక్రాంతి పర్వ దినంపురస్కరించుకొనిసీతారామలక్ష్మణుల,మూర్తినరసింహలక్ష్మీదేవి, చెంచులక్ష్మి, ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఉత్సవాలు మండలంలో ఘనంగా జరిగాయి. ఈ గ్రామాల్లో ని గ్రామోత్సవాన్ని గ్రామ పెద్దల ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. చిన్న భోదనం, గొడిగనూరు, ముత్యాలపాడు ఆయా దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహిం చి ఆ దేవుల ఉత్సవ విగ్రహాలను పురవీధు ల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారు. తెలు గు రాష్ట్రాలలో తెలుగు ప్రజలకు నూతన సంవత్సరంలో తొలి పండుగ కావడంతో వేసిన పైర్లు అధిక దిగుబడిలో వచ్చి పం టలు ఇంటికి రావడంతో ఈ పండను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం పార వేట ఉత్సవాలను నిర్వహించారు. ఈ ఉత్స వంలో భాగంగా ఉత్సవిగ్రహాలను గ్రామంలో కోలాహలంగా తీసుకొచ్చారు. అడుగడు గునా స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వ హించి కాయ కర్పూరాలను సమర్పించారు అలాగే సంక్రాంతి పర్వదినం సందర్భంగా మండలంలోని మల్లివేముల, పెద్ద భోదనం, చాగలమర్రి మద్దూరు నీలంపాడు దేవాల యాలన్నీ భక్తులతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గొడిగనూరు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో పారవేట ఉత్సవాలు నిర్వహించారు. అలాగే ముత్యాలపాడు ఆలయ ధర్మకర్త వరికుడి సుబ్బరాయుడు, కోట గారి జయ రాముడు, మంచి కంటి గోపి, రామసేసయ్య, చిన్న భోదనం, సర్పంచు యామ నర్సమ్మ, గ్రామ పెద్దలు యమ ఓబుల్ రెడ్డి, నంద్యాల మస్తాన్ రెడ్డి, యామ నర్సింహారెడ్డి, శివలింగారెడ్డి, మలివేముల, సర్పంచ్ ఈదుల సరోజమ్మ, మల్లారెడ్డి, ప్రతాపరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, జ్యోతిష్య రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, స్వామి రెడ్డి, బాబుల్ రెడ్డి, దస్తగిరి రెడ్డి పంచాయతీ కార్యదర్శి, లీలావ తి బాయ్ ఆయా గ్రామాల కార్యదర్శులు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు

**– ఎద్దుల బలప్రదర్శనలో యువత కేరింతలు**
**– బంధువుల రాకతో కళకళలాడిన గ్రామాలు**


పోటీలను ప్రారంభిస్తున్న టీడీపీ నాయకులు తాతిరెడ్డి తులసిరెడ్డి


ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. ముఖ్యంగా బండిఆత్మకూరు మండలంలోని పెద్దదేవలాపురం గ్రామంలో శ్రీ చిన్న బాదుల్లా స్వామి, శ్రీ పెద్ద బాదుల్లా స్వామి, మునిమంద లింగమయ్య స్వామి వార్ల సరిగెత్తు సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన ఒంగోలు జాతి జూనియర్ విభాగం ఎద్దుల బలప్రదర్శన గ్రామంలో ఆకట్టుకుంది. గ్రామానికి చెందిన కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ నాయకులు, ప్రముఖ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి, మహానంది దేవస్థానం మాజీ చైర్మెన్ కంచెర్ల సురేష్‌రెడ్డిలు హాజరయ్యారు. ఎద్దుల బలప్రదర్శన హోరాహోరీగా సాగాంది. చుట్టు పక్కల గ్రామాల నుంచి చూడటానికి వచ్చిన ప్రజలు ఆనందంతో సంబరాలు చేసుకున్నారు. వీటితో పాటు గ్రామంలోని యువత మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి తగిన బహుమతులను అందజేశారు. యువతకు పురుషుల విభాగంలో ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది. ఎద్దుల బలప్రదర్శనలో కోడుమూరుకు చెందిన శంకర్ ఎద్దులు మొదటి స్థానంలో నిలిచాయి. రెండవ, మూడవ స్థానంలో పి.రుద్రవరం చెందిన ఎద్దులు నిలిచాయి. నాలుగవ స్థానంలో ఏ.కోడూరుకు చెందిన చాగంటి శాన్విత ఎద్దులు నిలవగా ఐదవ స్థానంలో సోమయాజులపల్లె గ్రామానికి చెందిన వెలగల నరసయ్య యాదవ్‌కు చెందిన ఎద్దులు నిలిచాయి. ఆరవ, ఏడవ స్థానంలో కె.బొల్లవరం చెందిన ఎద్దులు నిలిచాయి. ఎనిమిదవ స్థానంలో మహానందికి చెందిన ఎద్దులు నిలిచాయి. ఈ కార్యక్రమంలో నానుగొండ వీరారెడ్డి, తాటికొండ బుగ్గరాముడు, కోడూరు వైవి సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ప్రభుత్వంలోనే నాయిబ్రాహ్మణులకు మేలు

**కర్నూలు టిడిపి ఇంచార్జి టి.జి భరత్**
**టిడిపిలో చేరిన నాయిబ్రాహ్మణ కుటుంబాలు**



**కర్నూలు మేజర్ న్యూస్ ప్రతినిధి :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే నాయి బ్రాహ్మణులకు అన్ని విధాలా మేలు జరుగుతుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. నగరంలోని మౌర్య ఇన్‌లో టి.జి భరత్ సమక్షంలో 51వ వార్డు కొత్తపేటకు చెందిన నాయి బ్రాహ్మణులు టిడిపి నేతలు చెన్నప్ప, రంగారెడ్డిల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వచ్చే ఎన్నికల్లో కర్నూల్లో టి.జి భరత్‌ను గెలిపించుకునేందుకు తాము కృషి చేస్తామని నాయి బ్రాహ్మణులు తెలిపారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత నాయి బ్రాహ్మణుల సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అన్ని కులాల వారికి మేలు జరుగుతుందన్నారు. కర్నూల్లో తనను గెలిపిస్తే అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటానన్నారు. నాయి బ్రాహ్మణులు పడుతున్న ఇబ్బందులను ప్రణాళికాబద్ధంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో శ్రీనివాసులు, నవీన్ కుమార్, కుమార్, అజయ్, గోవిందు, తులసి, మల్లికార్జున, బాబు, వెంకటేష్, వెంకటేశ్వర్లు, శ్రీను, కృష్ణబాబు, నారాయణలు ఉన్నారు.

## జనసేన బలోపేతానికి కృషి చేద్దాం..

**డోన్ మేజర్ న్యూస్ :** క్షేత్రస్థాయి నుంచి జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్క జన సైనికుడు కృషి చేయాలని జనసేన పార్టీ నాయకులు ఆలా మోహన్ రెడ్డి, పరదేశి మహేష్ కుమార్, కునిశెట్టి మల్లికార్జున రాయల్‌లు పిలుపునిచ్చారు. మంగళవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో వారు ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో డోన్ లో జనసేన కార్యాలయం ఏర్పాటు చేసుకునేందుకు చర్చలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ ఏ ఒక్క వర్గానికో, కులానికో సంబంధించింది కాదని ,పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు నచ్చిన ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జనసేనలో పనిచేయాలని వారు సూచించారు.సందు శీను, మహేష్, శ్రీ కంటి మధు, కొత్తపల్లి మధు, ఆవుల రాజశేఖర్, కోలా మధు పాల్గొన్నారు.



# ఏపిసిసి నూతన అధ్యక్షురాలు వైఎస్.షర్మిలకు శుభాకాంక్షలు

**శుభాకాంక్షలు తెలిపిన లక్ష్మీనరసింహ యాదవ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరం కలిసి పనిచేద్దాం..**



మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ యాదవ్

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఏపిసిసి నూతన అధ్యక్షురాలుగా నియమితులైన వైఎస్ షర్మిలకు నంద్యాల డి సి సి అధ్యక్షుడు లక్ష్మీనరసింహయాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మి నరసింహ యాదవ్ మాట్లాడుతూదివంగత నేత డాక్టర్ వైస్సార్ ఆశయాలను నెరవేర్చే దిశగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరం కలిసి పనిచేద్దామనిలక్ష్మీ నరసింహ యాదవ్ పిలుపునిచ్చారు.కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేకఆహ్వానితుడిగా గిడుగు రుద్రరాజును నియమించిన కాంగ్రెస్పార్టీ జాతీయఅధ్యక్షులుమల్లికార్జున ఖర్గే కి,సోనియా గాంధీకి, రాహుల్ గాంధీకి, సంస్థాగత ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్కి, మరియు ఆంధ్రప్రదేశ్ వ్యవహారాల ఇంచార్జి మాణికం ఠాగూర్కు ధన్యవాదాలు తెలిపారు.వైయస్ షర్మిలా రెడ్డి నూతన ఏపిసిసి అధ్యక్షులు గా నియమితులైన వైయస్ షర్మిలా రెడ్డి నాయకత్వంలో రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం గతం కంటే రెట్టింపుగా కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడం కోసం కృషి చేస్తామని రాజశేఖర్ రెడ్డి ఆశయాలు సాధించడం కోసం కాంగ్రెస్ పార్టీ నుంచి వెళ్లిపోయిన కాంగ్రెస్ వాదులారా తిరిగి రండి ఈ దేశాన్ని రాష్ట్రాన్ని కాపాడుకుందాం కాంగ్రెస్ నంద్యాల పార్లమెంటు జిల్లా డిసిసి అధ్యక్షులు మరియు ఏఐసిసి లక్ష్మీ నరసింహ యాదవ్ పిలుపునిచ్చారు.

# టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు



మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరుతున్న వైసీపీ కార్యకర్తలు

**మిడ్తూరు, మేజర్న్యూస్ :** మిడ్తూరు మండలంలోని పీరుసాహెబ్పేట గ్రామంలో వైసీపీ వర్గానికి చెందిన దాదాపు 20 కుటుంబాలు మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్రెడ్డి, పీరుసాహెబ్పేట గ్రామ టీడీపీ నాయకులు మహేశ్వర్రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి సమక్ష్యంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. పార్టీలో చేరిన ఓర్సు ఎల్లా నాగన్న, దండగుల కృష్ణ, ముర్తుజావలీ, ఆలీ, చిన్న నాయుడు, రఫీ, మధు, తదితరులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ ప్రజలు పెద్ద ఎత్తున టీడీపీలో చేరడం శుభ సూచికమని అన్నారు. రాష్ట్రాభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని అన్నారు. నియోజకవర్గం మొత్తంలో టీడీపీలోకి వలసలు కొనసాగుతున్నాయని కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి టీడీపీ విజయానికి తోడ్పడాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలిపించాలని పిలుపునిచ్చారు. జలకనూరు గ్రామానికి చెందిన దళిత కాలనీవాసులు మాండ్ర శివానందరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గిత్తా జయసూర్య, మైనార్టి నాయకులు సుభాన్, పీరుసాహెబ్పేట గ్రామానికి చెందిన దేరెడ్డి మహేశ్వర్రెడ్డి, పుల్లారెడ్డి, ఆర్.మహేశ్వర్రెడ్డి, రెడ్డివారి నాగేశ్వర్ రెడ్డి, మహేశ్వర్రెడ్డి, ఖాజా హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య రామాలయ నిర్మాణంతో రామరాజ్యం సాధ్యం

**- రాయలసీమ అభివృద్ధికై బిజెపి కట్టుబడి ఉంది..**

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర**




**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి:** అయోధ్య రామాలయ నిర్మాణంతో రామరాజ్యం సాధ్యమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర అన్నారు. మంగళవారం కర్నూలు నరసింహారెడ్డి నగర్ లోని బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోధ్యలోరాముని ప్రాణ ప్రతిష్ట ఆహ్వానాన్ని తిరస్కరించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక తప్పిదం చేసిందని అన్నారు. బిజెపి రాముని పేరుతో రాజకీయాలు చేయడం లేదని, దేశ ప్రజలను ఏకం చేసేందుకే లక్ష్యంగా నరేంద్ర మోడీ పని చేస్తున్నారని ఈ విషయం కాంగ్రెస్ పార్టీ గుర్తు పెట్టుకోవాలని సూచించారు. రాయలసీమ ప్రాంత అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉందని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యంగా గత తొమ్మిది సంవత్సరాలుగా మోడీ ప్రభుత్వం అనేక కేంద్ర విద్యా సంస్థలతో పాటు సంక్షేమ పథకాలను అందిస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు లోకేశ్వరయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ విజేత సూదేపల్లె

**విజేతలకు బహుమతులు అందించిన వైకాపా యువజన నాయకులు దొరపల్లె చిరంజీవి**



విన్నర్, రన్నర్లకు బహుమతులు అందిస్తున్న దొరపల్లె చిరంజీవి, గ్రామ సర్పంచ్ వై.రాముడులు

**డోన్, మేజర్న్యూస్ః** క్రీడలు క్రీడాకారులలోని నైపుణ్యాన్ని, సామర్థ్యాన్ని వెలికి తీసేందుకు దోహదపడుతాయని,ప్రతి క్రీడాకారుడు గెలుపు, ఓటములను స్పోర్టీవ్గా తీసుకోవాలని వైకాపా మండల యువజన నాయకులు దొరపల్లె చిరంజీవి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని దొరపల్లె గ్రామంలో మంగళవారం టెన్నిస్ బాల్ క్రికెట్బాల్ టోర్నమెంట్ను నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో కర్నూలు జిల్లా, పత్తికొండ నియోజకవర్గం, వెల్దుర్తి మండల పరిధిలోని సూదేపల్లె గ్రామానికి చెందిన మధుకృష్ణ టీం విజేతగా నిలవగా, రన్నర్గా దొరపల్లె గ్రామానికి చెందిన అశోక్ టీం నిలించింది. ఈ సందర్భంగా విజేతకు రూ.25వేలను బహుమతి దాత వైకాపా మండల యువజన నాయకులు ఎంజి.చిరంజీవి చేతుల మీదుగా, రన్నర్గా నిలిచిన దొరపల్లె గ్రామ క్రికెట్ టీంకు దాత దొరపల్లె గ్రామ సర్పంచ్ వై.రాముడు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

# టిడిపిలో చేరిన బంగారుపేట ప్రజలు



**కర్నూలు మేజర్ న్యూస్ ప్రతినిధి :** కర్నూలు నగరంలోని 13వ వార్డు బంగారుపేటకు చెందిన ప్రజలు కర్నూలు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. టిడిపి నేతలు సురేష్, శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో హుసేన్ ఖాన్, షేర్ ఖాన్, మెహబూబ్ ఖాన్, రియాజ్ ఖాన్ కుటుంబాలు టిడిపిలో చేరాయి. టి.జి భరత్ వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టిడిపికి మద్దతిచ్చి పార్టీలో చేరిన వారికి టి.జి భరత్ ధన్యవాదాలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కష్టపడాలని చెప్పారు. కర్నూల్లో తన గెలుపుతో నగరంలో ప్రతి ఒక్కరికీ మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు నేతలు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ డ్రైవింగ్ల పై స్పెషల్ డ్రైవ్

**15 మందికి కౌన్సిలింగ్**



**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** నగరలంలోని రె ండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం సాయంత్రం వివిధ ప్రాంతాల్లో సి.ఐ ఇంతియాజ్బాషా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 15 మందికి కౌన్సిలింగ్ ఇచ్చారు.సోమవారం రాజ్ వాహార్ సెంటర్,ఐదు కూడళ్ల రహదారిలో ,కొత్తపేట ప్రాంతంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి లైసెన్స్ లేని వారిని మైనరలను,శబ్ద కాలుష్యం చేసే ద్విచక్ర వాహనదారులను పట్టుకొని కౌన్సిలింగ్ ఇచ్చి వారి పై కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా సి.ఐ ఇంతియాజ్బాషా మాట్లాడుతూ,ఈ మధ్య కాలంలో మైనర్లు తమ ద్విచక్ర వాహనాలకు భారీ శబ్దం వచ్చే విధంగా సైలెన్సర్లను బిగించుకొని శబ్దం చేస్తుండడంతో ప్రజల నుండి ఫిర్యాదులు అందడంతో మైనరల డ్రైవింగ్ల పై ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ వ్యక్తి భారీ శబ్దాలతో వెళ్లుతున్న ద్విచక్ర వాహనం శబ్దం విని చనిపోవడం జరిగిందని తెలిపారు.ఇలాంటివి జరుగకుండా ఉండుందుకే ప్రతి రోజు నగరంలో స్పెషల్ డ్రైవ్లు నిర్వహిస్తునే ఉంటామని పేర్కొన్నారు.మైనర్ల తల్లిదండ్రులు తమ పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇస్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు.

# ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

**తారక రామా నగర్ లో సంక్రాంతి ముగ్గుల పోటీలు**



**డోన్ మేజర్ న్యూస్ :** డోన్ పట్టణంలోని తారక రామ నగర్ లో సోమవారం జనసేన పార్టీ సీనియర్ నాయకులు కుని శెట్టి రాయల్ మల్లికార్జున ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు.ఈ ముగ్గుల పోటీలకు మహిళలు, విద్యార్థినీలు అధిక సంఖ్యలో పాల్గొని ఒకటి రెండు మూడు నాలుగు బహుమతులను అందుకున్నారు.ఈ కార్యక్రమాన్ని శశి యూత్ ఆర్గనైజింగ్ చేపట్టారు.ఈ ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణయ నేతలు గా మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మద్రి సరళ దేవి, బేతంచర్ల మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ఎం పద్మావతమ్మ ,కుమారి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ , జనసేన సీనియర్ నాయకులు అడ్వకేట్ అలా మోహన్ రెడ్డి ,నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ప్రజా వైద్యశాల మల్లికార్జున పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి డిష్ రఫీ పాల్గొన్నారు.ఈ ముగ్గుల పోటీలకు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం పట్ల ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి జనసేన టిడిపి నాయకుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా జరిపిన జన సైనికులను కాలనీవాసులు అలాగే జేఎస్పీ, టిడిపి కూటమి నాయకులు అభినందించారు.

# ఎన్.టి.ఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం

**బనగానపల్లెరూరల్,న్యూస్ః**



మాజీ ఎమ్మెల్యే (ఫైల్ ఫోటో)

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్థంతి సందర్భంగా జనవరి 18వ తేదీన బనగానపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొని రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయడంతోపాటు ఆపదలో ఉన్న ఎంతో మందికి ప్రాణదానం చేసినవారు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రజలకు చేరవేయడంలో కీలకపాత్ర పోషించాలి

**డోన్, మేజర్న్యూస్ః** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమాలను, అభివృద్ధి గురించి ప్రజలకు చేరువయ్యే మార్గాలలో సోషల్ మీడియాదే కీలకపాత్ర అని, నేడు సోషల్ మీడియా మనలో అగ్రస్థానం సాధించుకుందని రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్రెడ్డి అన్నారు. ఈనెల 15వ తేది సోమవారం పార్టీ అధిష్టానం వైకాపా సోషల్ మీడియా డోన్ మండలం మరియు పట్టణానికి చెందిన సోషల్ మీడియా సైనికులకు పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయం నందు సోషల్ మీడియా సైనికులకు గుర్తింపు కార్డులను మంత్రి బుగ్గన చేతుల మీదుగా సోషల్ మీడియా నియోజకవర్గ కోఆర్డినేటర్ టిఈ.దినేష్గౌడ్, మండల, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్, కోకన్వీనర్స్కు గుర్తింపు కార్డులను అందజేశారు.సోషల్ మీడియా కన్వీనర్స్, కోకన్వీనర్స్ పాల్గొన్నారు.



సూర్య

బుధవారం | 17 జనవరి 2024

## శరీన్‌నగర్‌లో సంక్రాంతి సంబరాలు

### ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కల్లూరు లో సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. శరీన్ నగర్లో 29 వ వార్డు కార్పొరేటర్ సంగాల సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. 120 మంది మహిళలు పోటీలలో పాల్గొన్నారు. వీరిలో ప్రథమ బహుమతి బి లీలావతి 32 ఇంచుల ఎల్ ఇ డి టి వి, ద్వితీయ బహుమతి కె సుమలత వాషింగ్ మెషిన్, తృతీయ బహుమతి ఎం రేణుక వాటర్ గ్లిజర్, చతుర్ధ బహుమతి జానకి మిక్సి గెలుపొందారు. విజేతలకు బహుమతులు ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి కార్పొరేటర్లు దండు లక్ష్మి కాంతారెడ్డి, గాజుల శ్వేతా రెడ్డి, మిద్దె చిట్టమ్మ, వైజా అరుణ,నారాయణరెడ్డి,నాయకులు కల్లూరు సింగిల్ విండో ప్రెసిడెంట్ శివ శంకర్ రెడ్డి, ఏద్దుల శివారెడ్డి, భూపాల్ రెడ్డి,కృష్ణారెడ్డి, నాగమద్దిలేటి, తిరుపాలు, హుసేనాలం, హేమలత, నాగరత్నమ్మ, రాజు పౌలు, సోమేష్ శేఖర్ రత్నం, ప్రభాకర్, గంగా, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## హాలహర్విలో దొంగతనం..

### బ్యాంకు అధికారి ఇంట్లో దొంగలు హల్‌చల్..



**హాలహర్వి, మేజర్‌న్యూస్ :** హాలహర్వి పట్టణంలో నిన్న రాత్రి దొంగలు పడి పలు ఇళ్లలో దొంగతనాలు చేపట్టారు. మంగళవారం ఆలూరు,బళ్లారి ప్రధాన రహదారిపై ఉన్న బ్యాంకు అధికారి సునీల్‌కుమార్ ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లో దూరి బీరువా పగలగొట్టి ల్యాప్ ట్యాప్ తో పాటు మరికొన్ని వస్తువులను దొంగలించినట్లు పోలీసులు తెలిపారు. సంక్రాంతి సందర్భంగా ఉద్యోగులు మూడు రోజుల పాటు తమ సొంత ఊర్లకు వెళ్లడంతో గమనించిన దొంగలు సోమవారం రాత్రి చోరీ చేశారు. ఉదయం ఇంటిపక్క వారు చూడగా ఇంటి తలుపులు పగలగొట్టి ఉండడంతో యజమానులకు పిర్యాదు చేశారు. పోలీసులు వచ్చి పరిశీలించారు. బాధితుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని హాలహర్వి పోలీసులు తెలిపారు.

## ఆటల పోటీల్లో గెలుపోటములు సమానం



బహుమతులను అందజేస్తున్న నారపురెడ్డి

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** ప్రతి ఆటల పోటీల్లో క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని టీడీపీ మండల కన్వీనర్ నారపురెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని కొత్తపల్లిలో శ్రీ తాండవ మల్లేశ్వర స్వామి తిరుణాల సందర్భంగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు మండల కన్వీనర్ నారపురెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకుడు నాగేశ్వర యాదవ్ సమక్ష్యంలో క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ కబడ్డీ పోటీల్లో మొదటి బహుమతి గెలిచిన కొత్తపల్లి జట్టుకు రూ. 15 వేలు, రెండవ బహుమతి గెలిచిన ఆత్మకూరు జట్టుకు రూ. 10 వేలు, మూడవ బహుమతి గెలిచిన తమ్మరాజుపల్లె జట్టుకు రూ. 6 వేలు, నాలుగవ బహుమతి గెలిచిన కొత్తపల్లి జట్టుకు రూ. 3 వేలు అందజేశారు. ఈ క్రీడల వల్ల ఎంతో మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ఈ క్రీడాకారులు జిల్లా స్థాయిలోనూ గెలుపొందాలని అన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే

## కఠిన చర్యలు తప్పవు : సిఐ

**దేవనకొండ మేజర్ న్యూస్ :** గ్రామాలలో ఎంతటి వారైనా సరే చట్టవ్యతిరేకమైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సిఐ శ్రీనివాసులు సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా సిఐ మండలంలోని పి.కోటకొండ, కప్పట్రాళ్ల, వెలమకూరు తదితర గ్రామాలలో గ్రామ ప్రజలతో సమవేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలు ప్రశాంతంగా ఉండాలంటే ముందుగా మీరు మీ కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని మంచి ప్రవర్తనతో మెలగాలన్నారు. అలాకాకుండా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి మద్యం సేవించి అనవసరమైన సమస్యలకు వెల్లి ఘర్షణలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని జైలుకు పంపించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా గ్రామాలలో అక్రమ మధ్యం, నాటు సారా, పేకాట, మట్కా లాంటి వాటి జోలికి వెళ్లకుండా ఉంటే గ్రామాలు ప్రశాంతంగా ఉంటాయన్నారు. ఎవరి ప్రోద్భలమో చూసుకొని ప్రస్తుత జల్సాలకు అలవాటు పడి చట్టవ్యతిరేక మైన పనులకు పాల్పడుతూ నా దృష్టికి వస్తే ఎంతటి వారినైనా సరే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలిరండి

### – రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్‌రావు



ఆర్అండ్‌బి అతిథి గృహంలో మాట్లాడుతున్న విక్టర్ ప్రసాద్‌రావు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** విజయవాడలో ఈనెల 19వ తేదీన ఏర్పాటు చేస్తున్న నూతన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ప్రజలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్‌రావు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంకు వచ్చిన ఆయనకు రాష్ట్ర మాలమహానాడు గౌరవాధ్యక్షులు మేకల లింగస్వామి, దళిత, గిరిజన, బహుజన ప్రజా సంఘ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా విక్టర్ ప్రసాద్‌రావు మాట్లాడుతూ విజయవాడలో ఈనెల 19వ తేదీన రూ.400కోట్లతో 125 అడుగులతో నిర్మించిన అంబేద్కర్ విగ్రహం చాలా అద్భుతంగా ఉందని కావున అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ప్రతి ఒక్కరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ అందరివాడని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి గుర్తించి భారీ స్థాయిలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు భారీ ఎత్తున కార్యక్రమం నిర్వహిస్తుండడం సంతోషించదగ్గ విషయమన్నారు. మాలమహానాడు రాష్ట్ర గౌరవాధ్యక్షులు మేకల లింగస్వామి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని దళిత, గిరిజన, బహుజన ప్రజలంతా ఏకమై విజయవాడకు భారీ సంఖ్యలో బయలుదేరుటకు అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, దేవదాస్, జ్ఞానాభరణంకుమార్, శ్రీనివాసులు, ప్రేమ్‌కుమార్, రాముడు, సర్వయ్య, శ్రీనివాసులు, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు

### – నిరుపేద విద్యార్థికి సైకిల్ అందజేసిన శెట్టి విజయకుమార్



సైకిల్‌ను అందజేస్తున్న శెట్టి విజయకుమార్

**శిరువెళ్ల, మేజర్‌న్యూస్:** విద్యార్థులు చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రముఖ పారిశ్రామిక వేత్త శెట్టి విజయకుమార్ పేర్కొన్నారు. శిరువెళ్ల మజారా గ్రామమైన ఖాదర బాదర గ్రామానికి చెందిన బండి రామచంద్రుడు కుమారుడు బండి చంద్ర రాకేష్‌కు శెట్టి విజయకుమార్ సైకిల్‌ను పంపిణీ చేశారు. ఖాదర బాదర గ్రామం నుండి శిరువెళ్లలోని ఏపీ మోడల్ స్కూల్‌లో 6వతరగతి చదువుతున్న చంద్ర రాకేష్ రోజూ స్కూల్‌కు నడిచి వెళ్లడంతో ఆ విద్యార్థి కష్టాన్ని శెట్టి విజయకుమార్ దృష్టికి తీసుకురాగా స్పందించిన శెట్టి విజయకుమార్ మానవతా దృక్పదంతో విద్యార్థికి సైకిల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా శెట్టి విజయకుమార్ మాట్లాడుతూ చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని ఆయన అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు తమవంతు సహాయ సహకారాలు అందజేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శెట్టి ప్రణీత్, గూడూరు సంజీవ రాయుడు, శివరాయల్, నీలి రామారావు, ప్రసాద్, సంతోష్, మునయ్య, బండి వెంకట చంద్రుడు, బండి ఎద్దుల చెన్నప్ప, చెన్నయ్య, సాయికుమార్, పవన్‌కుమార్, శ్రీనివాసులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



కాంగ్రెస్ పార్టీ చేరుతున్న వారికి కండువాకప్పి ఆహ్వానిస్తున్న డాక్టర్ మోహన్‌రావు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** నంద్యాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతలమోహన్‌రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్‌ఖాన్ ఆధ్వర్యంలో డాక్టర్ రెహమాన్, యూసఫ్ వారి బృందం కాంగ్రెస్‌లో చేరారు. వీరికి డాక్టర్ చింతలమోహన్‌రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ మొదటి విడత భారత్ జూడో యాత్రను కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు ఈ దేశంలో విద్వేషానికి తావులేదు ప్రేమను మాత్రమే పంచుతామని నిరూపించి దిగ్విజయంగా పూర్తి చేసి భారత్ జోడో యాత్ర న్యాయయాత్రను ప్రారంభించారని, ఈదేశంలో చాలా వర్గాలకు అన్యాయం జరుగుతుందన్నారు. న్యాయం జరిగే వరకు పోరాడుతామని చెప్పి యువ నాయకులు రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయాత్రకు శ్రీకారం చుట్టిన సందర్భంగా వారి నాయకత్వాన్ని బలపరిచే విధంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని డాక్టర్ రెహమాన్, యూసఫ్‌లు తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలి





మోకాళ్లపై నిరసన చేస్తున్న అంగన్‌వాడీలు

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** అంగన్‌వాడీల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తున్న జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని ఏఐటీసీ మండల కార్యదర్శి కృష్ణమూర్తి పేర్కొన్నారు. మంగళవారం 36వ రోజు సమ్మెలోభాగంగా, అంగన్‌వాడీ కార్యకర్తలు మోకాళ్లపై నిరసన కార్యక్రమం ఏపి అంగన్‌వాడి వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకురాలు ప్రమీలమ్మ, విశ్వకుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయుసి మండల కార్యదర్శి కృష్ణమూర్తి, సిఐటీయు మండల కార్యదర్శి రామాంజిలు మాట్లాడుతూ, అంగన్‌వాడీల జీతాలను పెంచకుండా నిర్లక్ష్యం చేస్తుందని, తద్వారా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. సీఎం జగన్ అధికారంలోకి రాకముందు తెలంగాణకన్న రూ.వెయ్యి పెంచుతానని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ రోజు అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం మాట తప్పారన్నారు. ఇప్పటికైనా , జి.ఓ నెం. 2ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకురాలు చిట్టెమ్మ, చాయాదేవి, రాణి, గీత వాణి, సువర్ణ, రూథమ్మ, అంత ప్రమీల, రసూల్ బేగం, లత, విశ్వకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి



ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** తెలుగు వారి సంస్కృతి సంప్రదాయాలను ఉట్టిపడే లా కుటుంబ సభ్యులు, బంధుమిత్రలతో కలిసి ఆనందంగా జరుపుకొనే పండుగ సంక్రాంతి అని, తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా సంక్రాంతి నిలుస్తుందని పద్మావతి హైస్కూలు కరెస్పాండెంట్ ఆశా, స్పేస్ కంప్యూటర్ నిర్వాహకులు నూర్ భాషలు అన్నారు. సంక్రాంతి పండుగాను పురస్కరించుకొని పట్టణంలోని వివిధ కాలనీల్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను పండుగలు, వేడుకల ద్వారా భావితరాలకు నేర్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సంక్రాంతి అంటే రైతుల పండగ అని, సంవత్సరమంతా కష్టపడి వచ్చిన ధాన్యంతో ఇళ్ళంతా నిండుకొని పిల్లా పాపలతో సంతోసంగా బంధు మిత్రులతో సంతోషంగా గడిపే పండుగ అని అన్నారు. సంక్రాంతి అంటేనే పందేలు, ముగ్గుల పోటీలు నిర్వహిస్తు చిన్న, పెద్ద మొదలు అందరూ పాల్గొని ఆనందంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. నేటి ఆధునిక సమాజంలో పండుగల విలువలు కోల్పోతున్నామని, తెలుగువారి సంప్రదాయాలను మరిచిపోవడం జరుగుతుందన్నారు. తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని, ఎక్కడో దూరాన ఉన్నా సంక్రాంతికి ఉన్న ఊళ్లకు చేరుకోవడం, కొత్తగా పెళ్లైన జంటలు పుట్టినిళ్ళకు చేరుకోవడంతో కొత్త అల్లుళ్లతో సందడిగా సాగే పండుగాను భావితరాలకు పరిచయం చేస్తు కాపాడాలని అన్నారు. ఈ సిఐటియు నాయకులు , ఎపి పిరైతు సంఘం, మహిళ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు





**కల్లూరు మేజర్ న్యూస్:** సంక్రాంతి పండుగ సందర్భంగా కల్లూరు మండలం కే మార్కాపురం గ్రామంలో సంబరాలు అంబరాన్ని అంటాయి.. ముగ్గుల పోటీలో పాల్గొన్న విజేతలకు బహుమతులు పాణ్యం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు డి రామాంజనేయులు, తడకనపల్లె సర్పంచ్ షెహరాభి, కే మార్కాపురం గ్రామ టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఉలిందకొండ గ్రామంలో ... ఉలిందకొండ గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ఈవి రమణ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, ఆటో రివర్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ఇ వి రమణ బహుమతులు అందించారు. ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి గొల్ల సాయిలీల గ్రైండర్, రెండో బహుమతి బి మహారాణి లగేజ్ బ్యాగ్, మూడవ బహుమతి బి వనజ మిక్సీ, నాల్గువ బహుమతి ఎం మంజుల డిన్నర్ సెట్, పోటీల్లో పాల్గొన్న అందరికీ కన్సోలేషన్ బహుమతులు యుద్ధం ఫ్యామిలీ ఈ వీ ఆర్ టీమ్ %�డ% గ్రామ నాయకుల చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఆటో రివర్స్ పోటీల్లో మొదటి బహుమతి మధు సుధాకర్, రెండవ బహుమతి రాము, మూడవ బహుమతి మాసమ్, నాలుగో బహుమతి అంజి గెలుపొందారు. ఆటో రివర్స్ పోటీలను బొగ్గుల భాష ఆర్గనైజింగ్ చేశారు.. ఈ కార్యక్రమంలో యుద్ధం నాగప్ప, యుద్ధం శ్రీనివాసులు,యుద్ధం శ్రీకాంత్ , ఎం మురళి, కలాం భాష, బొగ్గుల షెక్షావలి , విక్రమ్ ,సివి రమణ, కే .రమేష్, చాకలి నారాయణ, గోవిందు, వీరేష్ , గొల్ల మహీంద్రా,లిఉలిందకొండ గ్రామంలో సంక్రాంతి పండగ సంబరాలులి ... ఉలిందకొండ గ్రామంలో సంక్రాంతి సందర్భంగా (ఈవి రమణ) గారు ఏర్పాటుచేసిన లిముగ్గుల పోటీలు మరియు ఆటో రివర్స్లి పోటీలు అంగరంగ వైభవంగా జరిగినవి , ఈ పోటీల్లో గెలుపొందిన వారికి %జు.ఎ% రమణ గారు బహుమతులు అందించడం జరిగినది, ముగ్గుల పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని చక్కటి ముగ్గులు వేయడం జరిగినది , ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలపడం జరిగినది , ముగ్గుల పోటీల్లో లిమొదటి బహుమతి గెలుపొందినలి (గొల్ల సాయిలీల) గారు గ్రైండర్ గెలుపొందారు , లిరెండో బహుమతిలి (బి.మహారాణి) గారు లగేజ్ బ్యాగ్ గెలుపొందారు , లిమూడవ బహుమతిలి (బి.వనజ) మిక్సీ గెలుపొందారు , లినాల్గువ బహుమతిలి (ఎం. మంజుల) గారు డిన్నర్ సెట్ గెలుపొందారు , ఈ పోటీల్లో పాల్గొన్న అందరికీ ప్రజెంటేషన్ గ్రిఫ్స్ ఇవ్వడం జరిగినది , గెలుపొందిన వారికి లియుద్ధం ఫ్యామిలీలి %�డ జుఎ=% టీమ్ %�డ% గ్రామ నాయకుల చేతుల మీదుగా బహుమతులు అందించడం జరిగినది మరియు లిఆటో రివర్స్లి పోటీల్లో గెలుపొందిన వారికి 1,2,3,4 బహుమతులు ఇవ్వడం జరిగినది , మొదటి బహుమతి (మధు సుధాకర్) , రెండవ బహుమతి ( రాము) , మూడవ బహుమతి (మాసమ్), నాలుగో బహుమతి (అంజి) గెలుపొందారు.. ఆటో రివర్స్ పోటీలను బొగ్గుల భాష గారు ఆర్గనైజింగ్ చేశారు.. ఈ కార్యక్రమంలో (యుద్ధం నాగప్ప, యుద్ధం శ్రీనివాసులు,యుద్ధం శ్రీకాంత్ , ఎం మురళి, కలాం భాష, బొగ్గుల షెక్షావలి , విక్రమ్ ,సివి రమణ, కే .రమేష్, చాకలి నారాయణ, గోవిందు, వీరేష్ , గొల్ల మహీంద్రా, సురేష్, నరేష్, చంద్ర, హరి, అశోక్, శంకర్, వాసు, వెంకటేష్, మణి, బొగ్గుల అక్బర్ బాషా, ఆటో యూనియన్, గ్రామ ప్రజలు , మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

### రాష్ట్రఎస్సీ సెల్ ఆర్గనైజర్ దేశపు కిరణ్ మై



**కోడుమూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడలను విస్మరించిందని విమర్శించారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలని టిడిపి రాష్ట్రఎస్సీ సెల్ ఆర్గనైజర్ కిరణమై అన్నారు. మంగళవారం బెలగల్ మండలంలోని బ్రాహ్మణ దొడ్డి గ్రామంలో ముగ్గుల,కబడ్డీ పోటీలను నిర్వహించారు. కబడ్డీ,ముగ్గుల పోటీలలో విజేతలకు టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజర్ నేశపోగుకిరణ్ మై,పాలేటి జయకృష్ణల ఆధ్వర్యంలో బ్రాహ్మణ దొడ్డి గ్రామంలో ఉదయం ముగ్గుల పోటీలను నిర్వహించగా, సాయంత్రం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఏర్పాటు చేశారు. ఇందులో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతిగా 15, 016/ ద్వితీయ బహుమతిగా 10,016 తృతీయ బహుమతిగా 5016/ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోనూ క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఆదాయంలో నారా చంద్రబాబు నాయుడు క్రీడాకారులను ప్రోత్సహించాడని క్రీడల కోసం బడ్జెట్లో అత్యధికంగా కేటాయించడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం తథ్యమని క్రీడలకు క్రీడాకారులకు పూర్వ వైభవం తిరిగి వస్తుందని వారు తెలిపారు.

### వైభవంగా శ్రీ అవధూత రామిరెడ్డి తాత

## 31వ ఆరాధన మహోత్సవములు

### ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి హాజరు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** పాత కల్లూరు లో శ్రీ అవధూత రామిరెడ్డి తాత 31వ ఆరాధన మహోత్సవము సోమవారం తాత సంస్థాన్ అధ్యక్షులు దాసరి రామచంద్రారెడ్డి అధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి హాజరై తాత ఆరాధన లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే టిడిపి పాణ్యం ఇన్చార్జి మాజీ శాసన సభ్యురాలు, గౌరు చరితా రెడ్డి, నందికొట్కూరు ఇన్చార్జి గౌరు వెంకటరెడ్డి గౌరు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి తాత కృపకు పాత్రులయ్యారు. ఇంకా బైరెడ్డి శబరి, కల్లూరు పెద్దలు, కల్లూరు తోపాటు ఆంధ్ర తెలంగాణ కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి వచ్చిన వందలాది మంది భక్తులు సంస్థాన్ సభ్యులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



# 36వ కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె




నిరసన దీక్షలో మాట్లాడుతున్న నాయకురాలు జె.లలితమ్మ

వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః అంగన్‌వాడీలు చేపడుతున్న నిరసన సమ్మె మంగళవారం 36వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణంలో కనుమ పండుగ రోజు ఏపి అంగన్‌వాడి వర్కర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలితమ్మ ముఖ్య అతిథిగా హాజరై నిరసన సమ్మెను కొనసాగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడి వర్కర్లు ఇంట్లో కటుంబ సమేతంగా చేసుకోవాల్సిన పండగను నిరసన చేస్తున్న టెంట్‌లో గడపాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఈ దయనీయమైన పరిస్థితిని అర్థం చేసుకుంటారని భావించాం కానీ ప్రభుత్వానికి సమ్మెను నీరగార్చే విధంగా భయం పెట్టే విధంగా ఎస్మా చట్టాన్ని, జీవో నెంబర్–2 ద్వారా నోటీసులు ఇచ్చి ఉద్యోగం నుంచి తీసేస్తాం అని వర్కర్స్‌ని భయపెడుతున్నారని, కానీ అలాంటి ఆలోచన ఏమి పెట్టుకోకుండా మన సమస్యలపైన పోరాడటానికి మూడు సంఘాలతో పాటు ఇతర రాజకీయ పార్టీలు కూడా పూర్తిగా మద్దతు ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున అంగన్‌వాడి వర్కర్లు, హెల్పర్లు ఎలాంటి బెదిరింపులకు భయపడవద్దన్నారు. రెండు రోజుల్లో ఆమరణనిరాహార దీక్ష చేయాలని అన్ని సంఘాలు నిర్ణయించాయన్నారు. కావున ఎలాంటి జీఓలకు, నోటీసులకు భయపడొద్దండని వర్కర్లకి, హెల్పర్లకు ఆమె ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి వర్కర్స్ సుశీలమ్మ, ఆలింబి, మాణిక్యమ్మ, సుకన్య, రేఖమ్మ, మాధవి, జయమ్మ, ముంతాజ్, మద్దమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పండుగపూట కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె



కోలాటం ఆడి నిరసన తెల్పుతున్న అంగన్‌వాడీలు

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** తమ న్యాయమైన కోర్కెలు తీర్చాలని గత 36 రోజులుగా అంగన్‌వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ చేస్తున్న సమ్మె 36వ రోజుకు చేరుకుంది. అందులో భాగంగా పండుగ పూట కూడా అంగన్‌వాడి వర్కర్స్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ నిరసన తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన దొర్నిపాడు తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడి వర్కర్స్ హెల్పర్స్ చేస్తున్న సమ్మెలో అంగన్‌వాడీలు వినూత్నంగా కోలాటం ఆడి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు ఉదయలక్ష్మి, మాధవీలు మాట్లాడుతూ ప్రజలందరూ సతోషంగా పండుగ చేసుకుంటుంటే అంగన్‌వాడీలు మాత్రం పండుగ చేసుకోకుండా సమస్యల పరిష్కారానికి రోడ్లపైకి వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరి అవలంభించడం బాధాకరమన్నారు. గత 36 రోజుల నుండి సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్ల డిమాండ్‌లను రాష్ట్ర ప్రభుత్వం ఇంత పరష్కరించకపోవడం చాలా దుర్మార్గమైన చర్య అని వారు మండిపడ్డారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని జి.వొ నెం. 2ను రద్దు చేయాలని కనీస వేతనం కింద రూ. 26వేలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని అంగన్‌వాడీల ప్రమోషన్లలో రాజకీయపరమైన జోక్యం ఉండరాదని అంగన్‌వాడీ పిల్లలకు అమ్మవొడి యూనిఫాం అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన కోర్కెలు తీర్చే వరకు ఎస్మా ప్రయోగించినా సమ్మెను అనిచివేయాలని చూసి బెదిరించడం జరిగినా వెనక్కి తగ్గేది లేదని సమ్మెను మరింత ఉధృతం చేసి తమ న్యాయమైన కోర్కెలు తీర్చే వరకు పోరాటం కొనసాగిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ అధ్యక్షులు ఉదయలక్ష్మి, మాధవి, టీచర్స్ వెంకట సుబ్బమ్మ, తులసమ్మ, సరోజినిబాయి, అరుణ కుమారి, లక్ష్మీదేవి, రమాదేవి, మంజుల, దానమ్మ, ఈశ్వరమ్మ, సుశీల, విజయలక్ష్మి, మహాలక్ష్మి, శారద, రాజేశ్వరీ, మల్లేశ్వరీ, లావణ్య, సుభాషిని, మార్తమ్మ, జ్ఞానమ్మ, లీలావతమ్మ, ఉమాదేవి, పద్మావతీలు పాల్గొన్నారు.

సూర్య



# మహావేడుకగా శ్రీదేవి భూదేవి శ్రీవేంకటేశ్వరస్వామి రథోత్సవం

– కనుల పండువగా సాగిన రథయాత్ర



రథోత్సవంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఊరేగింపు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** అందరికీ శుభం కలగాలని ఆలయాల్లో రథోత్సవాన్ని నేత్రోత్సవంగా నిర్వహించడం ఆనవాయితీ. రథోత్సవం అత్యంత పుణ్యదాయకమైనదని ఉభయ దేవేరులతో కూడిన కేశవుని దర్శించడం వల్ల పునర్జన్మ ఉండదని పురాణ వచనం. ఈ వేడుక నంద్యాల పట్టణంలోని సంజీవనగర్ కోద ఒడ రామాలయం శ్రీభగవత్ సేవా సమాజ్ సభ్యులు సూరయ్య, శ్రీనివాసులు, మధు సూధనగుప్తతో పాటు పట్టణ ప్రజలకు కల్పించారు. ధనుర్మాసం చివరి రోజు గోదాదేవి కల్యాణోత్సవం అనంతరం మరుసటి రోజు సంక్రాంతి పురస్కరించుకుని నూతనంగా తయారు చేసి తెప్పించిన రథోత్సవంలో



రథోత్సవం ముందర మహిళల కోలాట దృశ్యం

స్వామి అమ్మవార్లు భక్తులకు దర్శనం ఇచ్చేందుకు ఆశీనులయ్యారు. ఆలయ పండితులు శ్రీకాంత్‌శర్మ ఆచార్యత్వంలో రథానికి ప్రత్యేక పూజలు చేసి స్వామి అమ్మవార్లకు హారతులు ఇచ్చిన అనంతరం ఆలయం నుంచి ఊరేగింపుకు బయలుదేరారు. రథోత్సవ వేడుకల్లో భాగంగా మైసూర్ ఉంచి వచ్చిన చండమేళంతో ఊరేగింపుగా మహిళల కోలాటం, నృత్య ప్రదర్శనలు, చిన్నారుల దేవతల వేషధారణలతో శ్రీనివాససెంటర్, వివేకానంద సెంటర్, గాంధీచౌక్ వరకు రథోత్సవం కొనసాగింది. అక్కడ ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఎంతో వైభవంగా జరిగిన రథోత్సవ వేడుకల్లో భక్తులు విశేషంగా పాల్గొని తరించారు. కలియుగ ప్రత్యక్ష దైవాన్ని దర్శించుకుని కాయకర్పూరం సమర్పించుకున్నారు.

# యాగంటి ఉమామహేశ్వరుల గ్రామోత్సవం

– 5 గ్రామాల్లో పారువేట ఉత్సవాలు



గ్రామోత్సవంలో యాగంటి ఉమామహేశ్వరులు

**బనగానపల్లెమేజర్,న్యూస్‌ః** ఎర్రమల్ల కొండల్లో వెలిసిన యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి క్షేత్రంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా శ్రీ ఉమామహే శ్వరుల ఉత్సవ విగ్రహాలను భక్తిశ్రద్ధలతో పూజలను నిర్వహించి అభిషేకాలు చేసి మాఘమాసం మహాశివరాత్రి పండుగరోజున జరిగే శివపార్వతుల కళ్యాణాలను తిలకించేందుకు ఆహ్వానిస్తూ పాతపాడు, మీరాపురం, సాధుకొట్టం, యాగంటిపల్లె, మాదాసుపల్లె, గ్రామ ప్రజలను ఆహ్వానిస్తూ ప్రతి ఏటా ఈ ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ ఉమామహేశ్వరుల ఉత్సవ విగ్రహాలను ఆయా గ్రామాలకు ప్రజలు భక్తిశ్రద్ధలతో పళ్లకీని తీసుకురావడం జరిగింది. మొదట యాగంటి నుంచి పాతపాడు, సాయంకాలం పాతపాడు నుండి మీరాపురం రాత్రి యాగంటిపల్లె వేకువ జామున సాధుకొట్టం మీదుగా మాదాసుపల్లె గ్రామానికి చేరుకొని అక్కడి నుండి పాతపాడు గ్రామానికి చేరుకొని మంగళవారంనాడు యాగంటికి తిరుగు ప్రయాణం అయ్యారు. ఆలయ ఈ.వొ చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ ఛైర్మెన్ బుచ్చిరెడ్డి, ఆయా గ్రామాల గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మహానంది క్షేత్రంలో ఘనంగా పారువేట ఉత్సవాలు



పారువేటకు బయలుదేరిన స్వామివారు, పారువేట దృశ్యాలు

**మహానంది, మేజర్‌న్యూస్‌:** మహానంది పుణ్యక్షేత్రంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మహానంది పుణ్యక్షేత్రంలో పారువేట ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం మూలవరులైన శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామివార్లకు, శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామివార్లకు విశేషద్రవ్య అభిషేకార్చన పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులకు తిరుమంజన సేవ కార్యక్రమం నిర్వహించారు. లోక కళ్యాణార్థం గోపూజ మహోత్సవం నిర్వహించారు. సాయంకాలం సమయంలో హనుమద్ వాహనంపై శ్రీ సీతారామ లక్ష్మణ స్వామివార్లను కొలువుదీర్చి ప్రత్యేక అలంకారాలు చేసి పారువేట ఉత్సవాన్ని చేశారు. క్షేత్ర పరిధిలోని పర్యావరణ కేంద్రం వద్ద స్వామివార్లను కొలువుదీర్చి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం పారువేట ఉత్సవాన్ని నిర్వహించారు. యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పార్వతీపురంకు చెందిన సాకే తేజ గెలుపొందారు. అనంతరం మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలను నిర్వహించారు. మధు శిరీష మొదటి బహుమతి, శివ పార్వతి రెండవ బహుమతి, భువన మూడవ బహుమతిని గెలుపొందారు. వీరికి ఈఓ కాపు చంద్రశేఖర్ రెడ్డి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. అనంతరం స్వామివారి పల్లకి మహానంది గ్రామంలో విహరించారు. ఈ కార్యక్రమాలలో ఏఈఓ మధు, పర్యవేక్షకులు వెంకటేశ్వర్లు, ఇన్స్‌పెక్టర్ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.





గోపూజ నిర్వహిస్తున్న దృశ్యం, బహుమతులు అందజేస్తున్న దృశ్యం

# విషజ్వరాలతో గ్రామ ప్రజల బెంబేలు

మెరుగైన వైద్యం కోసం పట్టణాలకు పరుగులు తీస్తున్న రోగులు.. పట్టించుకోని వైద్య సిబ్బంది..



గ్రామంలో పారిశుద్ధ్యం లోపించిన దృశ్యం

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండలకేంద్రంలోగతవారం రోజులకు పైగా చిన్న పిల్లలు మొదలుకొని పెద్దల వరకు విషజ్వరాలు సోకి ఇబ్బందులు పడుతున్న స్థానిక వైద్య సిబ్బంది ఏమాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు గ్రామంలో సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా గ్రామంలో పూర్తిగా పారిశుధ్యం లోపించిడం,తాగునీరు కలుషితం కావడం వలనో ఏమో కాని ప్రతి ఒక్కరికీ ముక్కు దిబ్బడ,జలబు,పొడిదగ్గు,శ్వాస సక్రమంగా తీసుకొకపోవుడం తుమ్ములు, చలిజ్వరం రావడంతో పలువురు అనేక ఇబ్బందులకు గురవుతున్నామని రోగులు, గ్రామస్తులు వాపోతున్నారు. రోగుల బారిన పడిన వారు మెరుగైన వైద్యం కోసం పట్టణాలకు తరిలివెళ్లి పోతున్నారని వారు తెలిపారు.కొన్ని గ్రామాలలో కొన్ని చోట్ల తాగునీటి పైపులైన్లు మురుగు కాలువలో ఉండటంతో పైపులకు రంధ్రాలు పడి తాగునీరు పైపులోకి మురుగు నీరు చేరడంతో ఆ నీటిని తాగడం వలన రోగాలు వచ్చాయని మరి కొందరు అంటున్నారు. నీటి ట్యాంకులను శుభ్రం చేయకపోవడం వలన కూడా రోగాలు ప్రబలే అవకాశం ఉందని రోగులు ఆందోళన చెందుతున్నాట్లు కొందరు తెలిపారు. గ్రామంలో పలు వీధులలో పారిశుధ్యం లోపించిడం వల్ల డయేరియా, టైఫాయిడ్. మలేరియా. డెంగ్యూ. వంటి వ్యాధుల బారినపడి అవకాశం ఉందని పారిశుధ్యంపై పంచాయతీ అధికారులు కనీసం స్పందించక పోవుడం విచారకరమని గ్రామస్తులు మండిపడుతున్నారు. గ్రామంలో ఇంత జరుగుతున్న విషజ్వరాలు సోకిన గ్రామ వైద్యాధికారి, సిబ్బంది ఏమాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు గ్రామంలో బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా వైద్యాధికారులు స్పందించి గ్రామంలో విషజ్వరాలతో బాధపడుతున్న రోగులను గుర్తించి వారికి వెంటనే వైద్యం అందించాలని పలువురు రోగులు,గ్రామస్తులు వైద్యాధికారులను కోరుతున్నారు.

# అంగరంగ వైభవంగా ప్రారంభమైన పారువేట ఉత్సవాలు

పూజలు నిర్వహించిన ఆళ్ళగడ్డ రాజకీయ ప్రముఖులు



**ఆళ్ళగడ్డ, మేజర్ న్యూస్ :** నల్లమలఅరణ్యంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోమంగళవారంరాత్రి పారువేట ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఎగువ అహోబిల క్షేత్రంలో వెలసిన శ్రీజ్వాలనరసింహ స్వామి మకర సంక్రాంతి నాడు దిగువ అహోబిలం చేరుకున్నారు. దిగువ అహోబిలంలో కొలువుదీరిన శ్రీ ప్రహ్లాద వరద స్వామి, ఎగువ అహోబిలంలో వెలసిన శ్రీ జ్వాల నరసింహ స్వామిలు మార్చి మాసంలో జరిగే తమ కల్యాణోత్సవాలకు భక్తుల చెంతకు వెళ్లి స్వయంగా ఆహ్వానించేందుకు తరాలి వెళ్లారు. ఈ సందర్భంగా దిగువ అహోబిల ఆలయంలో ఉత్సవమూర్తులను ఆశీనులను చేసే అలంకరించి పారువేటకు వెళ్లేందుకు సిద్ధం చేసిన ఉత్సవ పల్లకికి పూజలు నిర్వహించారు. ఉత్సవమూర్తులను ఉత్సవమూర్తులను అలంకరించి ఆలయం వెనుక వైపు ఉన్న మండపంలో కొలువుంచి కుంభ హారతి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సంప్రదాయం ప్రకారం ప్రసాద వితరణ గావించారు. చెంచులు విల్లంబులు ధరించి నృత్యాలు చేస్తున్న తీరు అందరిని ఆకట్టుకుంది. వేలాది మంది భక్తులు తిలకిస్తుండగా ఉత్సవ పల్లకిలో కొలువుదిరిన స్వామివారి పల్లకికి చెంచులు విల్లంబులు సంధించారు. అనంతరం ఉత్సవ పల్లకి ఊరేగింపుగా బాచేపల్లి వైపు తల వెళ్ళింది. ఈ కార్యక్రమాన్ని అహోబిలం మఠం 46వ పీఠాధిపతి ఆధ్వర్యంలో, మఠం ప్రతినిధి సంపత్, ఓ ఎస్‌డి. శివప్రసాద్,కమ్యూనికేషన్ అధికారి సేతు రామన్ ఆధ్వర్యంలో పారువేట ఉత్సవాలు నిర్వహించారు. పల్లకిలో కొలువురిన శ్రీ జ్వాల నరసింహస్వామి, శ్రీ ప్రహ్లాద వరద స్వాములకు ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల నాని, రాష్ట్ర జల వనరుల శాఖ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు గంగుల ప్రతాపరెడ్డి, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ దంపతులు,ఆళ్లగడ్డ తాలూకా టిడిపి యువ నాయకులు భూమా జగద్విఖ్యాత్ రెడ్డి, తాలూకా బిజెపి బాధ్యులు భూమా కిషోర్ రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరందరికీ ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల ఆచార్యులు స్వామివారి శేష వస్త్రం కప్పి పూల మాలతో సత్కరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా డిఎస్పి వెంకటరామయ్య ఆదేశాల మేరకు తాలూకా సిఐ హనుమంతు నాయక్, పట్టణ సీఐ రమేష్ బాబు, రూరల్ ఎస్సై నరసింహులు, పోలీసు బృందం గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.







